క్లుప్తంగా

రాజీయే రాజమార్గం



మాట్లాడుతున్న సివిల్ జడ్జి జి.హరిప్రియ

నరసన్నపేట: మధ్యవర్తిత్వంపై న్యాయవాదులు అవగాహన పెంచుకోవాలని, సంప్రదింపుల ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి జి.హరిప్రియ అన్నారు. కోర్టు హాల్లో న్యాయవాదులతో న్యాయ విజ్ఞాన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. మధ్యవర్తిత్వం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. సమావేశంలో కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జామి కామేశ్వరరావు, నాయ్యవాదులు గణేష్, మధు, గొండు సత్యం, రాజశేఖర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం



ప్రిన్సిపాల్ పి.ఈ.ఎస్.పట్నాయక్

హిరమండలం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.ఈ.ఎస్.పాట్నాయక్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులైనవారు కళాశాలలో చేరవచ్చునన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ జనరల్ గ్రూపులతోపాటు వృత్తి విద్యా కోర్సులు (ఒకేషనల్) అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఊరటనిచ్చిన వర్షం



తురకపేట ప్రాంతంలో కురుస్తున్న వర్షం

ఎల్.ఎన్.పేట: మండల వ్యాప్తంగా గురువారం వర్షకురిసింది. ఉదయం ఆకాశం మబ్బులు వేయటంతోపాటు ఉదయం 11 గంటల వరకు చిరుజల్లులు కురుస్తూనే ఉండటంతో ఎండల నుంచి ఉపశమనం కలిగిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మే ప్రారంభం నుంచి వాతావరణం మారిపోయింది. మేఘాలు కమ్మేయటం, చిరు జల్లులు కురవటంతో ఎండలు, వేడి గాలుల తీవ్రత తగ్గింది. గత వారం రోజుల్లో అడపాదడపా కురిసిన వర్షాలకు రైతులు పొలం పనులతో పాటు వేసవి దుక్కిలు ప్రారంభించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తూరు: మండలంలోని కొత్తూరు, నివగాం 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 17 తేదీన ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నారు. ఈ మేరకు టెక్కలి ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ (ఆపరేషన్) జి.శంకర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు, నివగాం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

వేసవి దుక్కులతో మేలు



ట్రాక్టర్తో పొలం దున్నుతున్న రైతు

జలుమూరు: మండల పరిధిలో వేసవి దుక్కులు ప్రారంభమయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పొలం దుక్కికి అనువుగా ఉండడంతో రైతులు వేసవి దుక్కులపై దృష్టి సారించారు. ప్రస్తుతం ఈ దుక్కులు వల్ల కులుపు నివారణతోపాటు వెదలు వేసే రైతులకు మరింత అనువుగా ఉంటుంది. పచ్చిరొట్ట విత్తనాలు వేసే ముందు దుక్కులు చేస్తే పొలం మెత్త బడడంతోపాటు మట్టి అంతా కలియడం వల్ల నారుమడులు సారవంతంగా తయారవుతాయని వ్యవసాయ అధికారి కె.సురేష్ కుమార్ తెలిపారు.

విద్యుత్ లైన్ ఏర్పాటు



పాతపట్నం ఫ్లైఓవర్ వద్ద స్తంభాలకు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ వైర్లు

పాతపట్నం: పాతపట్నం అమ్మవారి ఆలయం వద్ద జాతీయ రహదారిపై ఉన్న పాత విద్యుత్ లైన్ను తొలగించి జాతీయ రహదారి ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్నారు. అందులో భాగంగా జాతీయ రహదారి పక్కన కొత్తగా నిర్మించిన విద్యుత్ స్తంభాలకు నూతన లైన్ను ఏర్పాటు చేశారు. గురువారం పాతపట్నం అమ్మవారి ఆలయం నుంచి కొరసవాడ వరకు ఉన్న విద్యుత్ లైన్ను జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు కొత్త లైన్ను ఏర్పాటు చేశామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మరో మూడు రోజులపాటు విద్యుత్ పనులు చేస్తామన్నారు.

డెంగీపై అప్రమత్తం

- పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం
- పలుచోట్ల అవగాహన ర్యాలీలు



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ర్యాలీ చేస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది



పొందూరు: పొందూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పొందూరు: డెంగీ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడివలస పీహెచ్సీ వైద్యాధికారులు నవీన్, రమేష్ నాయుడు అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పొందూరులో తాడివలస పీహెచ్సీ సిబ్బంది ర్యాలీ తీసిన సందర్భంగా ప్రజలకు సూచనలిచ్చారు. ఇంటి చుట్టూ నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. నీటి కుంటలు, తడి చెత్త లేకుండా చూసుకోవాలని సూచించారు. డెంగీ ప్రమాదకరమని చెప్పారు. డెంగీ సోకిన వారి కుటుంబంలో అందరికీ వచ్చే అవకాశం ఉందన్నారు. తీవ్ర జ్వరం, భరించలేని నొప్పులు తగ్గకుండా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, చర్మంపై దద్దుర్లు వంటివి కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా మందులను వాడాలని సూచించారు. ర్యాలీలో ఏఎస్ఎంలు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణకు సహకరించండి..

నరసన్నపేట: ప్రతిఒక్కరూ దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ పద్మరాజు అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మూడో సచివాలయం పరిధిలోని వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ చేపట్టారు. మురుగు నీరు లేకుండా చూస్తే దోమలను నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏఎన్ఎం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్.ఎన్.పేట: మన ఇంటితోపాటు పరిసరాలను, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లక్ష్మీనర్సుపేట, తురకపేట ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులు ఎస్.సునీత, నీతూ, ఎ.లక్ష్మీదీప్ అన్నారు. లక్ష్మీనర్సుపేట, తురకపేట ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. దోమల నివారణకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలన్నారు. తాగునీటి బోర్లు వద్ద టైర్లు ఉండకూడదన్నారు. వాడి పడేసిన కొబ్బరి బొండాలను గ్రామాలకు దూరంగా వేయాలన్నారు. ర్యాలీలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: డెంగీ వ్యాధిపై చాపర పీహెచ్సీ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా డాక్టర్ పావని ఆధ్వర్యంలో గురువారం చాపరలో ర్యాలీ నిర్వహించారు. డెంగీ నుంచి రక్షణ కోసం మనం నివాసం ఉండేచోట పరిశుభ్ర వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏవైనా డెంగీ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్లో..

ఆమదాలవలస రూరల్: డెంగీ వ్యాధి పట్ల ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి కె.మీనాకుమారి అన్నారు. మండలంలోని శ్రీనివాసాచార్యులపేట, అక్కులపేట గ్రామాల్లో అక్కులపేట పీహెచ్సీ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల ఉద్ధృతిని నివారించడానికి తగిన పద్ధతులు పాటించాలని, దోమ తెరలను విధిగా వాడుకోవాలని అవగాహన కల్పించారు. ర్యాలీలో ఈవో జనార్దనరావు, సూపర్వైజర్లు కె.రమణమూర్తి, భానుచందర్, ఏఎన్ఎం ధనలక్ష్మి, సుశీల, నిర్మల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జలుమూరులో..

జలుమూరు: ప్రజల భాగస్వామ్యంతోనే డెంగీ నివారణ సాధ్యమవుతుందని జలుమూరు పీహెచ్సీ జలుమూరు పీహెచ్సీ మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం భాగంగా జలుమూరు పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది పద్మావతి, చిన్నరాజులు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



ఆమదాలవలస రూరల్: శ్రీనివాసాచార్యులపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మెళియాపుట్టి: డెంగీపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పావని

49 మంది గైర్హాజరు

నరసన్నపేట: స్థానిక కోర్ టెక్నాలజీ సెంటర్లో ఏపీ ఎంసెట్ ప్రవేశ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 49 మంది గైర్హాజరు అయ్యారు. రెండు బ్యాచ్లుగా ప్రవేశ పరీక్షలు ఆన్లైన్ పద్ధతిలో జరుగుతున్నాయి. ఉదయం బ్యాచ్లో 330కి 25 మంది, సాయంత్రం బ్యాచ్లో 330 మందికి 24 మంది గైర్హాజరయ్యారు. సైన్స్ విభాగంలో పరీక్షలు జరిగాయి.



కోర్ టెక్నాలజీ సెంటర్ వద్ద వేచివున్న విద్యార్థులు

నీలమణిదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



నీలమణిదుర్గ ఆయలంలో ప్రత్యే పూజలు చేస్తున్న భక్తులు

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారికి సహస్రనామార్చనలు, నీరాజన మంత్ర పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 49వ వార్షిక మహోత్సవాల్లో భాగంగా 6వ రోజు గురువారం అమ్మవారికి ప్రత్యేకంగా ఆలంకరించి పూజలు చేశారు. యాగశాలలో ఖడ్గ నామాలతో కుంకుమార్చనలు, మాల మంత్ర హోమాలు నిర్వహించామని టి.వాసుదేవ రావు తెలిపారు. ఆలయ సిబ్బంది సుదర్శన రావు, అర్చకులు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

హిరమండలం: స్థానిక శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి కె.ఎర్రమ్మ అన్నారు. గ్రంథాలయలంలో వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో సమచం వృథా చేయకుండా గ్రంథాలయాలను వినియోగించుకుని పాఠ్యపుస్తకాలు, కథలు చదవి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతీరోజు ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ వేసవి శిబిరాలు జూన్ 7 వరకు కొనసాగుతాయన్నారు.



మాట్లాడుతున్న గ్రంథాలయాధికారి ఎర్రమ్మ

బాలవికాస్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

ఆమదాలవలస రూరల్: చిన్నారుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలవికాస్ తరగతులు ఎంతగానో ఉపయోగపడతావని లక్ష్మీనగర్ సత్యసాయి సమితి జోనల్ కన్వీనర్ ఎం.జనార్ధన రావు అన్నారు. పట్టణంలో లక్ష్మీనగర్ ప్రాంతంలో ఉన్నత సమితి ఆధ్వర్యంలో గురువారం చిన్నారులకు బాలవికాస్ తరగతులు నిర్వహించారు. ఈ తరగతులను బాలవికాస్ సీనియర్ గురువు మార్పు నారాయణమూర్తి ఆధ్వర్యంలో చేపట్టారు. వేసవికాలంలో చిన్నారులకు ఈ తరగతులు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని గురువు వెల్లడించారు. ట్రైనర్ దామోదర్ పట్నాయక్, కో ఆర్డినేటర్ ప్రతిమ పాల్గొన్నారు.



లక్ష్మీనగర్లో చిన్నారులకు బాలవికాస్ తరగతులు నిర్వహిస్తున్న సత్యసాయి సమితి సభ్యులు

సనాతన ధర్మ పునరుద్ధరణ

శ్రీకాకుళం కల్చరల్: సనాతన ధర్మ పునరుద్ధరణ కోసమే ఆదిశంకరాచార్యులు జన్మించారని ప్రముఖ వక్త నిష్టల నర్సింహమూర్తి అన్నారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో మహానుభావుల జయంతి వేడుకల్లో భాగంగా ఆదిశంకరాచార్యులు – జైత్రయాత్ర అనే అంశంపై గురువారం ప్రసంగించారు. అనంతరం వక్తను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.నారాయణమూర్తి, పప్పు పతంజలి శాస్త్రి, పి.అప్పలకొండ, ఎం.శ్రీనివాసరావు, బాబూరావు, అనూరాధ, కృష్ణారావు, తవుడు, వాసు, సంగమేశ్వరరావు పాల్గొన్నారు.



నర్సింహమూర్తిని సత్కరిస్తున్న మందిరం సభ్యులు

పురుషోత్తపురం..

సర్వదేవుళ్లకు నిలయం

- గ్రామంలో పుణ్యక్షేత్ర వాతావరణం
- వెల్లివిరిస్తున్న ఆధ్యాత్మికభావం



అయ్యప్పస్వామి ఆలయం వెలుపల మెట్లు పూజ చేస్తున్న భక్తులు

సరుబుజ్జిలి: సర్వ దేవుళ్లు ఒకేచోట కొలువైతే ఆ ప్రాంతం ఆధ్యాత్మిక ప్రదేశంగా విరాజిల్లుతుంది. నిత్యం భక్తులు నామస్మరణలు, మంగళవాయిద్యాలు, హోమాలు, అర్చనలు, వేదపండితులతో గ్రామమంతా పుణ్యక్షేత్ర వాతావరణం నెలకొంటుంది. గ్రామస్తుల్లో భక్తిభావం వెల్లివిరిసి అభివృద్ధికి నాందిపడుతుంది. వీటన్నింటికి కేరాఫ్ అడ్రస్గా మారుతున్న గ్రామం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం. సుమారు 4 వేల జనాభా కలిగిన గ్రామంలో ఆధ్యాత్మిక భావనతో గల భక్తులు అధికంగా ఉండడమేకాకుండా, ఆమదాలవలస నియోజకర్గంలో రాజకీయంగా కీలక భూమిక పోషించిన నేతలకు కొదవలేదు.

దేవాలయాలకు పెట్టిందిపేరు..

గ్రామమన్నాక ఏదో రెండు, మూడు దేవాలయాలు ఉండడం సహజం. పురుషోత్తపురం అన్ని దేవాలయాలకు నిలయమైన గ్రామం. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు నిత్యం ఆలయాలను దర్శించుకుంటారు. గ్రామానికి ప్రారంభంలోనే నిర్మించిన సూర్యనారాయణస్వామి ఆలయం భక్తుల తాకిడితో రెండో అరసవల్లిగా వర్ధిల్లుతుంది. రథసప్తమి రోజున భక్తులతో రద్దీగా ఉంటుంది. వెంకటేశ్వరస్వామి, రంగనాథస్వామి, కోదండరామస్వామి, వీరవెంకటసత్యనారాయణ, సుబ్రహ్మణ్య, నవదర్గ, అయ్యప్ప, ఉమాకామేశ్వరస్వామి, అభయాంజనేయ, షిర్డీసాయినాథ, త్రినాథస్వామి, సంతోషిమాత ఆలయాలు ఉన్నాయి. ముఖ్యంగా ధనుర్మాసం, కార్తీక మాసాల సమయంలో భక్తుల రాకతో గ్రామం మొత్తం భక్తసంద్రంగా మారుతుంది.



సూర్యనారాయణస్వామి ఆలయం



పురాతన శివాలయంలో శివలింగానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



అయ్యప్పస్వామి ఆలయం



ఉమాకామేశ్వర ఆలయం

ఆధ్యాత్మికతవృద్ధి



భక్తిభావన వృద్ధి చెందాలంటే ప్రజలంతా నిత్య జీవితంలో కొంతభాగం ఆధ్యాత్మిక చింతనకు సమయం కేటాయించాలి. అయ్యప్ప సహిత వీరవెంకటసత్యనారాయణస్వామి ఆలయంలో నిత్య పారాయణ జరుపుతూనే ఉంటాం. దీనివల్ల లోకశాంతి కలుగుతుంది.

– అరవెల్లి భాస్కరశర్మ, రాజేశ్వరిపీఠం వ్యవస్థాపకులు, పురుషోత్తపురం

గ్రామానికి ప్రత్యేకత



రథసప్తమి రోజున దేవాలయంలో సూర్యనమస్కారాలు, జపాలు చేస్తుంటాం. ప్రతీరోజు క్షీరాభిషేకాలు, అర్చనలు చేస్తాం. స్వామి వారి దర్శనం కోసం ఇతర ప్రాంతాల నుంచి రాజకీయ నేతలు, వ్యాపారులు, ఉద్యోగులు అధికంగా తరలివస్తారు. దీనిలో భాగంగా అన్ని దేవాలయాల దర్శనభాగ్యం భక్తులకు కలుగుతుంది.

– బంకుపల్లి గోపాలశర్మ, సూర్యనారాయణస్వామి ఆలయ అర్చకులు, పురుషోత్తపురం

మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు అవగాహన



కాశీబుగ్గ: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మాధురి

కాశీబుగ్గ: మధ్యవర్తిత్వం(మీడియేటర్)పై న్యాయవాదులు అవగాహన కలిగి ఉండాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి యు.మాధురి అన్నారు. న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం న్యాయవాదులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీడియేటర్ పాత్ర, మధ్య వర్తిత్వం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.విశ్వేశ్వరరావు, కార్యదర్శి పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్రాజు, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అహ్మద్, పైల రాజారత్నం నాయుడు, పి.ఎల్.నారాయణ, ఎల్.చంద్రశేఖర్, కోత రజనీకుమార్, బి.కె.ఆర్.పట్నాయక్, శ్యామ్, చిట్టిబాబు, గురుబెల్లి ప్రభాకర్, రవి పట్నాయక్, సుధారాణి, దావ్య, సూపరింటెండెంట్ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: న్యాయవాదులు మధ్య వర్తిత్వంపై అవగాహన కలిగి ఉండాలని ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి, మండల లీగల్సెల్ చైర్మన్ పి.పరేష్కుమార్ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం వల్ల కలిగే ఉపయోగాలు, పాటించాల్సిన నియమాలు వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాదులు రమణయ్య, సీతయ్యరెడ్డి, ప్రహ్లాదరెడ్డి, నాగరాజు పాత్రో, మనోజ్కుమార్, బైరాగిరెడ్డి, వినయ్చంద్ర పట్నాయక్, భగవాన్దాస్, వరలక్ష్మి, ప్రసాదరెడ్డి, రాంబాబు, కృష్ణమూర్తిరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ నిత్యానంద పట్నాయక్, ఉపాధ్యాయులు గగనకుమారి, ఉషారాణి పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పరేష్కుమార్